# మనమందరం బైబిలును ఒకే విధంగా అర్థం చేసికోగలమా?

ఈ రోజుల్లో బైబిలు పఠనం చాలా తక్కువగా జరుగుతుందనేది దుఃఖకరమైన వాస్తవం. ఎంతో మంది దేవుని వాక్యాన్ని చదివి పరిశీలించడం లేదు. కొన్ని కారణాలనుబట్టి యిది నిజం. (1) అలక్ష్యంవలన కొందరు చదవక పోతారు. అనేకులకు బైబిలు అక్కరలేనట్టు కన్పిస్తుంది. అది సత్యమో కాదో వారికి పట్టదు. దానియందు వారికి శ్రద్ధలేదు. (2) మత సంబంధమైన విషయాలలో కొంత అక్కర ఉంటుంది కాని వీరు బైబిలు చదువరు ఎందుకంటే వారికి దాని ప్రాముఖ్యత తెలియదు. ఈలాటి ఆహారం కొరకు వారు ఎప్పుడు రుచిని పెంచుకోలేదు. (3) దేవుని గ్రంథమనే అద్దంలోనికి కొందరు తేరిచూడరు ఎందుకంటే దాచిన వారి నిజ స్థితిని అది బయలుపరచుతుంది. దానిలో చూచేదాన్ని వారు యిష్టపడరు. (4) బైబిలు అర్థం కాదనే అభిప్రాయముగల జనులు బైబిలును చదువరు.

బైబిలును అర్థం చేసికొనడాన్ని గూర్చి మనం మాట్లాడుతూ ఉండగా, ఈ పాఠం ప్రధానంగా నాల్గవ గుంపు వారి భావంపై, దృష్టి నిలుపుతుంది.

## మనం దాన్ని అర్థం చేసికోగలమా?

మనం బైబిలును అర్థం చేసికోలేమనే కల్పన రోమన్ కథోలిక్ క్లెర్జీనుండి వచ్చింది. జనులను వారి హక్కులనుండి తొలగించడానికి ప్రీస్టులనబడేవారు ఈ సిద్ధాంతాన్ని కల్పించారు. లేఖనాలు సామాన్య జనులకొరకు కాదు, అధికార పూర్వకమైన వ్యాఖ్యానం కొరకు వారు సంఘానికి రావాలని చెప్పారు. ఈ విధంగా, వారు తమ సభ్యులను నిస్సహాయులైన ప్రజలుగా చేసికొన్నారు.

లేఖనాలు ప్రజలందరికొరకని, అవి కేవలం గర్విష్టులైన పదవీ నిర్వాహకులకు మాత్రమే కాదని లేఖనాలు స్పష్టంగా తెలుపుతున్నాయి. "క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి" అని క్రైస్తవులు ఆజ్ఞాపించబడ్డారు (కొలస్సీ. 3:16). "వాక్యమను పాలకొరకు అపేక్షించుడి" అని బుద్ధి చెప్పబడింది (1 పేతురు 2:2). మనకు బోధ కలుగుటకు లేఖనాలు వ్రాయబడ్డాయని పౌలు అన్నాడు (రోమా 15:4; 1 కొరింథీ. 10:11). సహోదరులందరికి తన పత్రికను చదివి వినిపించుమని పౌలు హెచ్చరించాడు (1 థెస్స. 5:27). సాధారణంగా జనులందరికొరకు కాకపోతే ఈ లేఖన భాగములయొక్క

అర్థమేమి? మనకు అర్థంకాని దాన్ని చదువమని దేవుడు మనకు ఆజ్ఞాపించాడా? అలాగైతే ఈ క్రింది ప్రతిపాదనలలో ఏదో ఒకటి సత్యమై యుండాలి: మనం అర్థం చేసికోగలిగేలా ఆయన యివ్వలేకపోవచ్చు లేదా ఆయన అలా చేయకపోవచ్చు. ఆయన తన శక్తి అభిశంసించలేదని చెప్పడం, ఆయన మంచితనాన్ని నిరాకరించలేదనడం. వాస్తవానికి, వారు అర్థం చేసికోలేరన్న విషయం దేవుడు ఎరిగి, ఒక బయల్పాటును యిచ్చి చదవనాజ్ఞాపించాడంటే మనం తప్పక నమ్మలేం.

## మనం ఒకే విధంగా అర్థం చేసికోగలమా?

మనం బైబిలును అర్థం చేసికోగలమని కొందరు అంగీకరించికూడ, మనమందరం ఒకే విధంగా అర్థం చేసికోలేమని వారు నిర్బంధం చేస్తారు. ఇదే భావనను ముందుగా చర్చించాం, దాన్ని భిన్న రూపంలో చేసాం. లేఖనాల భావాన్ని మనం గ్రహించలేమని క్రీస్తులు చేసిన వాదనలాంటిదే. మన గత ప్రతిపాదనలు తిరిగి వర్తిస్తాయి: మనమందరం ఒకే విధంగా అర్థం చేసికోగల బయల్పాటును దేవుడు యివ్వనట్లయితే, ఆయన యివ్వలేక పోయాడు లేదా ఇవ్వదలచుకోలేదు.

మనమందరం అర్థం చేసికోగల సందేశాన్ని దేవుడు యివ్వగలడు; అందరు అర్థం చేసికొన్నట్టయితే, మనమందరం ఒకే విధంగా అర్థం చేసికోవాలి. కొందరు బైబిలును అపార్థం చేసికోవచ్చు, కాని మనం వేరు వేరుగా అర్థం చేసికొంటామనేది అసంభవం.

మనమందరం ఒకే విధంగా అర్థం చేసికోగల బయల్పాటును దేవుడు అనుగ్రహింప కున్నట్టయితే, మనం అర్థం చేసికొనడానికి ఆయనకు యిష్టం లేదనే తీర్మానానికి వచ్చాం. ఏదియేలాగున్నా, అర్థం చేసికోవాలని ఆయన మనలను కోరుతున్నాడు! తన ప్రజలందరు ఏకీభవించి నిలవాలని ఆయన కోరుకొంటున్నాడు. క్రొత్త నిబంధన ఏకత్వం కొరకు విన్నవించుకొంటుంది (యోహాను 17:21; 1 కొరింథీ. 1:10).

ఏకంగా గ్రహించకుండా ఏకత్వం ఉండగలదా? లేదు! "సమ్మతింపకుండ యిద్దరు కూడి నడుతురా?" (ఆమోసు 3:3; KJV). గనుక, ఏకత్వం కొరకైన బైబిలు విన్నపం – బైబిలును చదివి దాన్ని అర్థం చేసికోవాలని, అందరం ఒకే విధంగా అర్థం చేసికోవాలని కోరుతుంది. ఒక సువార్తికుడు ప్రసంగ వేదికమీద నిలిచి ప్రతిసారి వేరు వేరైన రక్షణ సంకల్పాన్ని ప్రకటిస్తుంటే దేవుడు అంగీకరిస్తాడా? అలాగే, పదిమంది వ్యక్తులు పదిరకాలైన రక్షణ సంకల్పాలను ప్రకటించుతూ ఉంటే, ఆయన వారిని ఎలా అంగీకరిస్తాడు!

## మత సంబంధమైన వ్యత్యాసాల సంగతి ఏమి?

బైబిలును ఒకేలా చూడలేక పోవడానికి కారణం మనలో ఉన్న విభేదాలే రుజువు చేస్తాయి. నిజమేనా? మన వ్యత్యాసాలు కొన్ని ఎలాటివి?

మత ప్రపంచము మత సిద్ధాంతాలమీద వేరైయ్యింది. ఏ మత సిద్ధాంతాలు? బైబిలా? బైబిలు మత విశ్వాస ప్రమాణ గ్రంథమైతే ఎవడైనా ఆక్షేపించుతాడా? లేదు.

క్రీస్తు అనుచరులని చెప్పుకునేవారు కడకు పేర్ల విషయంలో కూడా వేరైయ్యారు.

ఏమి పేర్లు? "క్రైస్తవుడు" అనే పేరా? లేదు. బైబిల్లో కన్పించని పేర్ల విషయంలో వ్యత్యాసం, విభజన.

అలాగే ఆరాధకులు ఏలాటి బాప్తిస్మము అనే దానిమీద విభజింపబడ్డారు. ... కొందరు ముంచడం ప్రకటిస్తున్నారు, కొందరు చిలకరింపు, మరి కొందరు కుమ్మరింపు. వీటిలో దేనియందు మనం విభజింపబడ్డాం? బాప్తిస్మమంటే పాతిపెట్టబడడమనే భావనను ఎవడైనా ఆక్షేపిస్తాడా? (కొలస్సీ. 2:12). లేదు! బైబిల్లో కన్పించని ఆచరణలవలన విభజనలు వచ్చాయేగాని, దేవుని వాక్యము బోధించిన సిద్ధాంతాలవలన వచ్చినవి కావు.

## ముగింపు

బైబిలును చదివి పరిశీలించు. "అది నీ పాదములకు దీపమును నీ త్రోవకు వెలుగుగానుంటుంది" (కీర్తన. 119:105). దాన్ని నీవు ఎంత దీర్ఘంగా చదివి పరిశీలన చేస్తూ ఉంటావో, అంత ఎక్కువగా నీ గ్రహింపు పెరుగుతున్నట్టు కనుగొంటావు. "వాక్యమను ఆ పాలకొరకు అపేక్షించు" (1 పేతురు 2:2).

బైబిలు సరిపోతుందని అంగీకరించు. దానితో, దానితోనే తృప్తిపొందియుండు! లేఖనాల్లో ప్రస్తావించని ఆచారాలలోనికి వెళ్లకు. ఎందుకంటే, అపార్థానికిని, విభజనకును హేతువదే. బైబిలుతో సంతుష్టిపడియుండు!